

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

▪ ఎమ్ఎస్ ఎస్ ఓ ద్వారా టాయిలెట్స్ కిచెన్ షెడ్ల కు భూమి పూజ

▪ నిజాంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా _ ఎమ్మెల్యే రోహిత్ రావు

రామాయంపేట, (నిజాంపేట) మే 19 (సిరి న్యూస్) నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్, నస్కల్, నందగోకుల్, నిజాంపేట్, గ్రామాలలో పలు అభివృద్ధి



పనులకు మంగళవారం నాడు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు భూమి పూజ చేశారు. ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. నస్కల్ , నంద గోకుల్ గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా బోరు మోటర్ ఫిట్ చేయడం జరిగిందన్నారు ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా మా సంస్థ ద్వారా బోర్లు వేయించి మోటార్లను ఫిట్ చేయడం జరుగుతుం దన్నారు. పాఠశాలలో టాయిలెట్స్ లేక కిచెన్ షెడ్లు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధ్యాయులు తెలపడంతో వెంటనే ఎం ఎస్ ఎస్ ద్వారా రాంపూర్ పాఠశాలకు సొంత నిధులతో 35 లక్షల రూపాయలతో టాయిలెట్స్ కు కిచెన్ షెడ్డు కు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 40 లక్షల రూపాయలతో టాయిలెట్స్ కిచెన్ షెడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. మండలంలో ఎక్కడైనా పాఠశాలల్లో ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, కట్టించడానికి సిద్ధంగా ఉన్నాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాశ్ రెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమర సేనా రెడ్డి, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా , కో ఆప్షన్స్ సభ్యుడు దేమే యాదగిరి, పార్టీ నాయకుడు రమేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రనాయక్, మాజీ ఎంపీపీ సిద్ధిరాములు, మాజీ పట్టణ అధ్యక్షులు నజీరుద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు ఉపస ర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

**రామాయంపేట, మే 19 (సిరి న్యూస్)** కెమిస్టుల మనగడను కాపాడుకోవడానికి, తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ మే 20, 2026 బుధవారం రోజున దేశవ్యాప్త మందుల షాపుల బంద్ కు పిలుపు నిచ్చింది. భారత్ కెమిస్టుల సమ్మెగా రూపాంతరం చెందిన ఈ ఆందోళనలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి కెమిస్ట్, ఫార్మసిస్ట్ పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నేతలు యాదగిరి గౌడ్. వెంకటేషం గుప్తా, నర్సింలు, శ్రీనివాస్ గుప్తా తదితరులు కోరారు. తమ వృత్తి ఉనికిని, హక్కులను మరియు భవిష్యత్తును కాపా డుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెకు ప్రధానంగా ఆన్ లైన్ ఫార్మసీల ద్వారా జరుగుతున్న మందుల అక్రమ అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలనే డిమాండ్ ప్రధాన కారణంగా ఉంది. దీనితో పాటు కార్పొరేట్ ఫార్మసీ సంస్థలు ఇస్తున్న భారీ డిస్కౌంట్లను అరికట్టి మార్కెట్ ను నియంత్రిం చాలని, ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా నివారించాలని కెమిస్టుల సంఘం డిమాండ్ చేస్తోంది. అలాగే ఇరవై ఆరు మార్చి రెండు వేల ఇరవై నాటి జీఎస్ఆర్ 220 నోటిఫికేషన్ వల్ల రోగులకు కలిగిన అసౌకర్యాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని ప్రభుత్వం పునఃసమీ క్షించాలని కోరుతున్నారు. కెమిస్టుల ఐక్యతే మా హక్కుల కోసం పోరాటం అనే నినాదంతో నేడు దేశవ్యాప్తంగా వైద్య దుకాణాలు మూతపడనున్నాయి. ప్రతి మెడికల్ షాప్ యజమాని మరియు సిబ్బంది ఈ బంద్ కు తప్పక సహకరించాలని AIOCD స్పష్టం చేసింది. అత్యవసర వైద్య సేవలు మినహా సాధారణ మందుల కొనుగోలుదారులు ముందుగానే ప్రత్యామ్నాయాలు చూసుకోవాల్సి ఉంది.